తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
RNI NO.APTEL / 2013 /50370
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
Simultaneously Published from Hyderabad & Karimnagar.

ప్రకటనల కోసం సంప్రదించండి
72868 84263

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

హైదరాబాద్ | బుధవారం 27 జూలై 2022 | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్ | సంపుటి : 9 | సంచిక : 22 | పేజీలు : 10+12 | వెల: 4/-

గుజరాత్‌లో కాటేసిన కల్తీ మద్యం..

30 మంది బలి.. ఇంకా విషమంగానే చాలా మంది బాధితుల పరిస్థితి

- బోతాద్, అహ్మదాబాద్ జిల్లాల్లోని గ్రామాల్లో చోటుచేసుకున్న ఘటన
- రసాయనాలు నేరుగా కలిపి విక్రయించినందునే దారుణం జరిగింది
- డీజీపీ అశీష్ భాటియా వెల్లడి.. పదిహేనేళ్లలో 845 మంది మృత్యువాత..
- రాష్ట్రంలో మద్య నిషేధం అమలులో ఉన్నా యధేచ్ఛగా విక్రయాలు

దుర్ఘటనకు కారణమైన కల్తీ మద్యం ఇదే..

గాంధీనగర్(జనంసాక్షి): గుజరాత్ గ్రామాల్లోని పేదలను కల్తీ మద్యం కాటేస్తోంది. ఇటీవల అక్రమంగా తయారు చేసిన మద్యం సేవించిన ఘటనలో ఇప్పటివరకు 30మంది ప్రాణాలు కోల్పోయారు. మరో యాభై మందికిపైగా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో చాలా మంది బాధితుల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తోంది. గుజరాత్‌లోని బోతాద్, అహ్మదాబాద్ జిల్లాల్లోని గ్రామాల్లో ఈ విషాద ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లో మద్యం తయారీ, అమ్మకంపై పూర్తి నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయి నప్పటికీ పలు గ్రామాల్లో కల్తీ మద్యం తయారీ యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో బోతాద్ జిల్లాలోని రోజిద్ గ్రామానికి చెందిన కొందరు కూలీలు సోమవారం ఉదయం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వారు సమీపంలోని బర్వాలా, బోతాద్ పట్టణ ఆస్పత్రులకు **మిగతా 2లో..**

అట్టుడుకుతున్న పార్లమెంట్

ధరలపెరుగుదల,జిఎస్టీపై చర్చకు విపక్షం పట్టు.. రూల్ 267 కింద చర్చను చేపట్టాలని చైర్మన్‌కు విజ్ఞప్తి

తిరస్కరణతో ఫ్లకార్డులతో సభ్యుల ఆందోళన.. ఐదేళ్లలో ఒక్కసారి కూడా చర్చించరా అంటూ ప్రశ్న

ముగ్గురు టీఆర్ఎస్ ఎంపీలతో సహా 19మంది సభ్యుల సస్పెన్షన్..

న్యూఢిల్లీ(జనంసాక్షి): ధరల పెరుగుదల, జీఎస్టీ పెంపు వంటి సమస్యలపై తక్షణమే చర్చను చేపటాలని రాజ్యసభలో విపక్ష పార్టీల ఎంపీలు పట్టుబట్టారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టారు. రూల్ 267 కింద చర్చను చేపట్టాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ నిబంధన కింద రాజ్యసభలో ఆ రోజు చర్చకు నమోదయిన అంశాలను సస్పెండ్ చేయవచ్చు. ఈ నిబంధనను ఉపయోగించే ధరల పెరుగుదలపై చర్చను ఆరంభించాలని విపక్ష పార్టీల ఎంపీలు కోరారు. ఈ క్రమంలో సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్న 19 మంది ప్రతిపక్ష ఎంపీలు వారంపాటు సస్పెండ్ అయ్యారు. సభ సజావుగా సాగకుండా నిరసనలు, ఆందోళనలతో అడ్డుపడుతున్నారనే కారణంతో రాజ్యసభ చైర్మన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సస్పెండ్ అయిన తర్వాత కూడా ఎంపీలు సభను వీడక నిరసన తెలుపుతుండడంతో సమావేశాలను గంటపాటు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయంపై రాజ్యసభ నాయకుడు, మంత్రి పీయూష్ గోయెల్ స్పందించారు. ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయాల్సి వచ్చిందని, భారమైన హృదయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎన్నిసార్లు చెప్పినా చైర్మన్ విజ్ఞప్తులను వీళ్లు పట్టించుకోలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోలుకుని, పార్లమెంట్‌కు ధరల పెరుగుదలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గోయెల్ వివరించారు. ఎంపీలను సస్పెండ్ చేయడంపై తృణమూల్ కాంగ్రెస్ ట్విటర్ వేదికగా స్పందించింది. ఎంపీలను సస్పెండ్ చేయగలరు.. కానీ గొంతు నొక్కలేరని పేర్కొంది. కాగా ఏకంగా 19 మంది ఎంపీలను సస్పెండ్ చేయడంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేసాయి. ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక, సామాజిక విధానాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. **మిగతా 2లో..**

సోనియాపై ఈడీ ఆరుగంటలపాటు ప్రశ్నల హింస

మళ్లీ నేడు కూడా రావాలని హుకుం

ఢిల్లీ(జనంసాక్షి): నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుదీర్ఘ సమయం పాటు విచారించింది. మంగళవారం నాడు సుమారు 6 గంటల పాటు విచారణ కొనసాగించింది. ఈ ఉదయం 11 గంటల సమయంలో ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్న సోనియా గాంధీని అధికారులు రెండు దఫాల్లో విచారించారు. ఈ సందర్భంగా సోనియా స్టేట్‌మెంట్లను రికార్డు చేసిన అధికారులు.. బుధవారం కూడా మరోసారి విచారణకు రావాలని సమన్లు జారీచేశారు. రెండోసారి విచారణలో భాగంగా మంగళవారం ఉదయం 11గంటలకు **మిగతా 2లో..**

గంగా ప్రక్షాళన ఏమైంది?

కోట్లు కుమ్మరించినా కానరాని ఫలితం..ఎంపి వరుణ్ గాంధీ ఫైర్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నమామి గంగే' కార్యక్రమంపై బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ మరోమారు విమర్శలు గుప్పించారు. సొంత పార్టీకిచెందిన వరుణ్ ప్రశ్నలు లేవనెత్తారు. రూ.11వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ గంగా నది ఎందుకు కలుషితమవుతోందని ప్రశ్నించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నమామి గంగే కార్యక్రమం జరుగుతోంది. 2014-15 ఆర్థిక **మిగతా 2లో..**

అన్నం పెడితే..సున్నం పెడతావా..!

ఈటెల రాజేందర్ విశ్వాస ఘాతకుడు • హుజూరాబాద్‌లో ఓటమి భయంతో గజ్వెల్ పాట

దమ్ముంటే బిజెపిలో చేరే వారిపేర్లు బయటపెట్టాలి • మీజేజెమ్మ దిగి వచ్చినా టిఆర్ఎస్‌ను ఏమీ చేయలేరు

• మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వవిప్ బాల్క సుమన్

హైదరాబాద్,(జనంసాక్షి): హుజురాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విశ్వాస ఘాతకుడని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ధ్వజమెత్తారు. ఆయన తిన్నింటి వాసాలను లెక్కబెట్టారని మండిపడ్డారు. 2004కు ముందు ఈటెల అడ్రస్ ఎక్కడ..? ఈటెలను మంత్రి చేసింది కేసీఆర్ కదా? అని సుమన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, కేపీ వివేకానందతో కలిసి బాల్క టీఆర్ఎస్ఎల్పీలో మీడియాతో మాట్లాడారు. ఈటెల రాజేందర్ మాటలను చూసి జనం నవ్వుకుంటున్నారని సుమన్ పేర్కొన్నారు. ఆయన శిఖండి రాజకీయాలు చేస్తున్నారు. ఆరోగ్య మంత్రిగా, ఆర్థిక మంత్రిగా ఈటెల అవినీతికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్‌లో రాజేందర్ ఓటమి ఖాయమన్నారు. అందుకే గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. ఈటెల కేసీఆర్‌పై పోటీ చేసే సిపాయా? అని ప్రశ్నించారు. ఆయన ఓ చెల్లని రూపాయి అని విమర్శించారు. పబ్లిసిటీ కోసమే ఈటెల ఈ తంటాలు పడుతున్నారని పేర్కొన్నారు. బీజేపీలో ఈటెలది బానిస బతుకు అని తెలిపారు. **మిగతా 2లో..**

వీడని వర్షాలు..

నగరజీవితం అతలాకుతలం

తెలంగాణ వ్యాప్తంగా మళ్లీ వర్షాలు ..జంటనగరాల్లో అర్ధరాత్రి వర్షబీభత్సం

జంట జలాశయాలతో పాటు హుస్సేన్ సాగర్‌కు వరద పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు..

నీటమునిగిన పలు కాలనీలు.. రాష్ట్రంలో ప్రాజెక్టులకు పెరిగిన వరదపోటు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో సోమవారం అర్ధరాత్రి తర్వాత భారీ వర్షం కురిసింది. పలుప్రాజెక్టుల్లోకి మళ్లీ వరద పెరిగింది. గోదావరి పరివాహకం ప్రాంతాల్లో వరద పెరుగుతోంది. వికారాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్, రంగారెడ్డి, హన్మకొండ, సిద్ధిపేట జిల్లాల్లోతో పాటు జీహెచ్‌ఎంసీ పరిధిలో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా వికారాబాద్‌లో 13 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. మద్గుల్ చిట్టెంపల్లిలో 12.4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సర్పన్‌పల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకున్నది. భారీ వర్షాలకు వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. తాండూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. పలు జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో ఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షాపాతం నమోదైంది. **మిగతా 2లో..**

ప్రపంచంలో కెల్లా తెలంగాణలోనే అత్యధిక పత్తిదిగుబడి

రైతులతో మంత్రి నిరంజన్‌రెడ్డి ఆత్మీయ ముఖాముఖి

యాసంగిలో పత్తిసాగుచెయ్యాలని పిలుపు

హైదరాబాద్(జనంసాక్షి): ప్రపంచంలోకెల్లా అత్యధికంగా తెలంగాణలోనే అత్యధిక పత్తి దిగుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం బస్వాపురంను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రైతువేదికలో మాట్లాడుతూ" 24 గంటల కరంటు, సాగునీరు అందుబాటులో ఉన్నం దున యాసంగి పత్తి సాగు లాభదాయకం. తెలంగాణ రైతాంగం యాసంగి పత్తి సాగుపై దృష్టి సారించాలి. పత్తిలో యాసంగి సాగును అనుసరించి నాంది పలికారు. పంటల వైవిధ్యీ కరణ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం యా సంగిలో పత్తి సాగును ప్రోత్సహిస్తోం ది. తెలం గాణ భూములు పత్తి సాగుకు అత్యం త అనుకూలం. ప్రపంచంలో పత్తి ఉత్పత్తిలో భారత్ ది అగ్రస్థానం.. కానీ ఉత్పాదకతలో వెనకబడి ఉంది. పత్తి సాగులో ఉత్పాదకత పెంచే రకాలు, యాంత్రీకరణ, యాసంగి పత్తి సాగుపై ప్రభుత్వ దృష్టి సారించిం ది. రైతాంగం వానాకాలంతో పాటు యాసంగిలో పత్తి సాగు చేయాలి. ఎన్నో ఏళ్లు కష్టపడి రైట్ సోదరులు విమానం కనుగొన్నారు. యాసంగిలో పత్తిని సాగుచేసి వెంకటేశ్వర్లు కొత్త చరిత్రను సృష్టించి అందరికీ ఆదర్శమయ్యారు .వ్యవసా య సాగులో నూతన విప్లవం సృష్టించి రైతాంగానికి ఆదర్శంగా నిలిచినందుకు నేను స్వయంగా వచ్చి అభినందించడానికి వచ్చాను. ఆదిమ సమాజం నుండి నేటి **మిగతా 2లో..**

ఎంఎంటీఎస్ రైలు ఢీకొని ముగ్గురి మృతి

హైటెక్ సిటీ సమీపంలో ఘోర దుర్ఘటన

హైదరాబాద్(జనంసాక్షి): హైటెక్ సిటీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. ఎంఎంటీఎస్ రైలు ఢీకొని మగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ సమీపంలోని మూల మలుపు వద్ద ఎంఎంటీఎస్ రైలును గమనించకుండా పట్టాలు దాటేందుకు ప్రయత్నించిన రాజప్ప, శ్రీను, కృష్ణను రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఒకరి వద్ద మద్యం సీసాలు ఉన్నట్టు గుర్తించారు. **మిగతా 2లో..**

ఏపీపై కేఆర్ఎంబీకి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు

2లో

కామారెడ్డి యువకుడికి మంకీపాక్స్ నెగెటివ్

2లో